regrouped, wherever necessary.

For **LARSEN & TOUBRO INFOTECH LIMITED**

Sanjay Jalona
Chief Executive Officer & Managing Director

Adfactors 472

Particulars	ended 31/12/2017	ended in the previous year 31/12/2016	9 months ended 31/12/2017	ended in the previous year 31/12/2016	figures for the period ended 31/03/2017
	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
Total Income from Operations	4,172.98	3,111.84	11,451.89	9,037.28	12,321.43
Net Profit / (Loss) before Tax	338.15	275.96	841.60	360.06	695.52
Net Profit / (Loss) after Tax	258.68	275.96	650.29	360.06	614.80

1. "The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial results is available on the Stock Exchange websites, www.nseindia.com and www.bseindia.com and on the Company's website www.stocksandsecurities.adityabirlacapital.com "
2. During the quarter the Company has allotted 68,990 number of equity shares of face value of Re. 1 each pursuant to the exercise of stock option (ABML - Employee Stock Option Scheme - 2014) by the employees
3. Previous period/year figures have been regrouped or reclassified wherever necessary.

Date: January 24, 2018
Place: Mumbai

By Order of the Board
For Aditya Birla Money Limited
Tushar Shah - Director
DIN: 07504267

MCO
Corporation Ltd.
a Undertaking)
89. Email:mail@kamcoindia.com,materials@kamcoindia.com

TICE
r the following items:

Description
y of Castiron Components List 4
ply of Cast Iron Components List 5
ply of Cast Iron Components List 6
upply of Spring Lock Washers
Supply of Roller Bearings

contact Materials department. Sd/-
Managing Director

HINDUSTAN STEELWORKS CONSTRUCTION LIMITED
(A Government of India Undertaking) CIN : U27310WB 1964 GOI 026118
A. A. Road, Kalyani, Near Petrol Pump
PO: Agartala College, Tripura (W), Agartala-04

CORRIGENDUM-I

NIT No. 145/TRRDA/HSCL/SE(P)/Ex-C/PD-III/2017-18

The last date of Download/Sale & Submission of above tenders is extended upto 29/01/2018 upto 3:00 PM. The Technical bids of the tenders shall be opened on 30/01/2018 at 3:00 PM. Other terms & conditions shall remain unchanged. For further details please visit the PMGSY e-procurement Portal at **https://pmgsytenderstrp.gov.in.**

Advt. No.17-18/096 General Manager (Engg.)

Co.Ltd.
Enterprise)
ricants
Kolkata-700 001
Kolkata-700088
ite: www.balmerlawrie.com
.ak@balmerlawrie.com

#GiveItUp
Feel the Joy of Giving

n	Due date & Time (IST)
C & F condary hasi, UP	Due Date: 26.02.2018 [15:00 Hrs]
C & F condary uwahati,	Due Date: 26.02.2018 [15:00 Hrs]
C & F condary ulagarh, 3.	Due Date: 26.02.2018 [15:00 Hrs]

awrie.com for further detail. omitted online only at he revisions, clarifications, s etc. to the above tenders Lawrie website only merlawrie.eproc.in). Bidders keep themselves updated.
Sr. Manager (Logistics & 033-24500110, E-mail ID:

CK BIRLA GROUP HIL

HIL LIMITED

CIN: L74999TG1955PLC000656
Regd. Off: Office No. 1 & 2, L7 Floor, SLN Terminus, Survey No. 133, Near Botanical Gardens, Gachibowli, Hyderabad- 500032, Telangana
Tel: 040-30999000, Website: www.hil.in

NOTICE

Pursuant to Section 91 of the Companies Act, 2013 and Regulation 42 of SEBI (Listing Obligation and Disclosure Requirements) 2015, the Company has fixed 6th February, 2018 as Record Date for the purpose of determining the eligible shareholders entitled to receive Interim Dividend for the Financial Year 2017-18 for the shares held in physical as well as in dematerialized (electronic) form. The **Interim Dividend** as aforesaid will be paid from 9th February, 2018 onwards.

The intimation sent to Stock Exchange is available at the website of the Company **www.hil.in/investors** and on the website of National Stock Exchange and Bombay Stock Exchange.

For **HIL Limited**
G. Manikandan
Place: Hyderabad **(Company Secretary &**
Date: 24-01-2018 **Financial Controller)**

CK BIRLA GROUP | HIL

The most trusted building materials solutions brand in India

CIN: L74999TG1955PLC000656

CELEBRATING 70 YEARS

ASIA'S MOST TRUSTED BRAND ASIA 2016

Superbrand

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS PERIOD ENDED DECEMBER 31, 2017

(₹ in lacs except per share data)

Sl. No.	Particulars	Quarter ended			Nine months period ended	
		31.12.2017	30.09.2017	31.12.2016	31.12.2017	31.12.2016
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited
1.	Total income from operations	28198	25646	23674	98990	94093
2.	Net Profit for the period (before Tax and Exceptional items)	1949	1489	1154	8993	7292
3.	Net Profit for the period before tax (after Exceptional items)	1949	1489	966	8993	6604
4.	Net Profit for the period after tax (after Exceptional items)	1428	943	798	6058	4811
5.	Total Comprehensive Income for the period [Comprising Profit for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	1429	877	799	5993	4845
6.	Equity Share Capital	749	749	749	749	749
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	-	-	-	-	-
8.	Earnings per share (Face value of ₹10/- each) Basic and Diluted	19.14	12.64	10.69	81.18	64.47

Notes:

The above is an extract of the detailed format of unaudited financial results for the quarter and nine months period ended December 31, 2017 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015.

The full format of the aforesaid results along with notes are available on the Stock Exchange websites of National Stock Exchange of India Limited and BSE Limited at www.nseindia.com and www.bseindia.com respectively and Company's website at http://hil.in/investors/financials/.

By order of the Board
Dhirup Roy Choudhary
Managing Director & CEO
DIN : 07707322

Place : New Delhi
Date : January 24, 2018

Complete roofing and building solutions

Regd. Office: L7 Floor, SLN terminus, Gachibowli, Hyderabad - 500032, Telangana State, India

CHARMINAR BIRLA AEROCON BUILDING SOLUTIONS HYSIL

BS- Kolkata 25-01-18

భారత్‌లోనూ అందుబాటులోకి వాట్సాప్ బిజినెస్ యాప్

న్యూఢిల్లీ: సోషల్ మీడియా దిగ్గజం వాట్సాప్ బిజినెస్ యాప్ ఇప్పుడు భారత్ కు కూడా వచ్చేసింది. ఇప్పటి వరకు ఇండోనేషియా, ఇటలీ, మెక్సికో, యూకే, యూఎస్ దేశాల్లో మాత్రమే ఇది అందుబాటులో వుంది. భారత్లోని చిన్న, మధ్య తరహా వ్యాపారులు వాట్సాప్ బిజినెస్ యాప్ను ఇప్పుడు ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ ప్లాట్ఫాంపై గూగుల్ ప్లే స్టోర్లో ఈ యాప్ లభిస్తుంది.

త్వరలో ఐఓఎస్ ప్లాట్ఫాంపై కూడా ఈ యాప్ను విడుదల చేయనున్నారు. వ్యాపారస్తులు ఎవరైనా సరే దీన్ని ఉచితంగా డౌన్లోడ్ చేసుకుని తమ ఖాతాదారులకి నేరుగా టచ్లో ఉండొచ్చు. తద్వారా సులభంగా వ్యాపార కార్యలాపాలను నిర్వహించుకోవచ్చు. వాట్సాప్ లాగానే ఈ బిజినెస్ యాప్ కూడా కాల్స్, మెసేజ్లను థర్డ్పార్టీకి చేరకుండా ఎండ్ టూ ఎండ్ ఎన్క్రిప్షన్ను ఆఫర్ చేస్తోంది. ప్రొఫైల్ ఫొటో సెక్యూరిటీతోపాటు లైవ్ లొకేషన్ షేరింగ్ను కూడా అనుమతిస్తుంది. అయితే ఇప్పటికే ఆన్లైన్ పేమెంట్ల దిగ్గజం పేటీఎం కూడా చిన్న, మధ్యస్థ వ్యాపారులకు సౌలభ్యంగా ఉండటం కోసం 'పేటీఎం ఫర్ బిజినెస్' యాప్ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

24-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,630.72
గరిష్ఠం	35,150.21
కనిష్ఠం	34,621.67
ముగింపు	**36,161.64**
మార్పు (పా)	21.66
మార్పు (శా)	0.07

నిఫ్టీ	
ఆరంభం	10,993.01
గరిష్ఠం	11,092.00
కనిష్ఠం	10,083.45
ముగింపు	**11,086.00**
మార్పు (పా)	2.30
మార్పు (శా)	0.02

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,565.50	+114.08	+1.00
S&P BSE SENSEX Next 50	37,400.35	+346.71	+0.94
S&P BSE 100	11,547.46	+112.80	+0.99
S&P BSE Bharat 22 Index	3,881.53	+60.62	+1.59

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DELTACORP	388.70	+38.45	+10.98
JINDALSTEL	290.75	+27.10	+10.28
STRTECH	395.50	+27.90	+7.59
HATHWAY	45.15	+3.15	+7.50
DEN	129.15	+8.45	+7.00

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RALLIS	251.90	-19.25	-7.10
CANFINHOME	461.30	-24.30	-5.00
GESHIP	434.55	-21.10	-4.63
VIDEOIND	19.90	-0.90	-4.33
GODREJPROP	845.30	-35.65	-4.05

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
ZEEL	593.80	946.77	15902382
BHARTIARTL	490.90	146.78	2973299
POWERGRID	196.00	146.75	7537042
HDFCBANK	1951.30	141.87	727190
HDFC	1881.75	127.28	676606

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.8895	యూరో	78.1241
యెన్	57.6400	పౌండ్	88.5956

బ్యాంకులకు కేంద్రం భారీ ఉద్దీపన

- భారత చరిత్రలో అతిపెద్ద రీకాపిటలైజేషన్ ప్లాన్
- వెల్లడించిన కేంద్రం
- మొండి బకాయిలను వసూలు చేస్తామన్న అధికారులు
- ఎస్‌బీఐకి రూ. 8,800 కోట్లు
- ఐడీబీఐకి రూ. 10,610 కోట్లు
- మొత్తం రూ. 88,139 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ బూస్ట్ అందించింది. గతేడాది అక్టోబర్‌లో ప్రకటించిన అతిపెద్ద బ్యాంకు రీక్యాపిటలైజేషన్ ప్లాన్ వివరాలను బుధవారం నాడు వెల్లడించింది. మొండిబకాయిలను సమస్యపై పోరాడమే లక్ష్యంగా.. ప్రభుత్వ రంగ బ్యాంకుల నిర్వహణను మెరుగుపరిచేందుకు కేంద్రం ఈ ప్లాన్‌ను ఆవిష్కరించింది. ఈ ప్లాన్‌లో భాగంగా తొలుత రూ.88,139 కోట్ల మూలధనాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోకి చొప్పించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

వాటిలో భాగంగా ఎస్‌బీఐకి రూ.8,800 కోట్లు, ఐడీబీఐకి రూ.10,610 కోట్లు, పీఎన్‌బీకి రూ.5,740 కోట్లు, బీవోబీకి రూ.5,375 కోట్లు, కెనరా బ్యాంకుకు రూ.4,865 కోట్లు, యూనియన్ బ్యాంకుకు రూ.4524 కోట్లు, సిండికేట్ బ్యాంకు రూ.2,839 కోట్లు, ఆంధ్రాబ్యాంకుకు రూ.1,890 కోట్లు, విజయ్ బ్యాంకుకు రూ.1,277 కోట్లు, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకుకు రూ.785 కోట్లు, బ్యాంకు ఆఫ్ ఇండియాకు రూ.9,232 కోట్లు, యూసీఓకు రూ.6,507 కోట్లు, ఐఓబీకి రూ.4,694 కోట్లు, ఓబీసీకి రూ.3,571 కోట్లు, దేనా బ్యాంకుకు రూ.3,045 కోట్లు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రకి రూ.3,173 కోట్లు, యునిటెడ్ బ్యాంకుకు రూ.2,634 కోట్లు, కార్పొరేషన్ బ్యాంకుకు రూ.2,187 కోట్లు, అలహాబాద్ బ్యాంకుకు రూ.1,500 కోట్లు లభించనున్నాయి.

ఈ రూ.88,139 కోట్లలో రూ.8,139 కోట్లను బడ్జెట్ కేటాయింపుల ద్వారా అందించనుంది. ఈ రీక్యాపిటలైజేషన్‌ను బ్యాంకుల పనితీరు ఆధారంగా చేసుకుని అందించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఆరోగ్యకరంగా ఉంచడమే తమ ముఖ్యమైన బాధ్యత అని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ తెలిపారు. బ్యాంకులకు ఎఫ్‌డీఐ పరిమితిని పెంచే ప్రతిపాదనేమీ లేదన్నారు. కాగ, వచ్చే రెండేళ్లలో మొండిబకాయిలతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ.2.11 లక్షల కోట్లు ఇవ్వనున్నట్టు అరుణ్‌జైట్లీ గతేడాదే ప్రకటించిన సంగతి తెలిసిందే.

స్పీడు తగ్గినా లాభాల్లోనే

- గత ఐదు సెషన్లుగా సంచలనాలు
- కొనసాగిన ఐదు రోజుల రికార్డు
- స్వల్ప లాభాలతో ముగిసిన మార్కెట్లు
- ఆరున్నర శాతం నష్టపోయిన ఎయిర్‌టెల్

ముంబై: గడచిన ఐదు సెషన్ల నుంచి రికార్డుల మోత మోగిస్తున్న స్టాక్ మార్కెట్లు నేడు కాస్త నెమ్మదించాయి. నేడు డెరివేటివ్ కాంట్రాక్టులు ముగుస్తున్న నేపథ్యంలో, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గు చూపారు. దీంతో, మార్కెట్లు స్వల్ప లాభాలను మాత్రమే నమోదు చేశాయి. ఈ రోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 22 పాయింట్ల స్వల్ప లాభంతో 36,162 వద్ద ముగిసింది. నిఫ్టీ 2 పాయింట్ల లాభంతో 11,086 వద్ద క్లోజ్ అయింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌లో ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్ (20.00%), ఎన్ఐఐటి టెక్నాలజీస్ (9.97%), ఐఐఎఫ్ఎల్ హోల్డింగ్స్ (8.03%), హెక్సావేర్ టెక్నాలజీస్ (7.51%), అమరరాజా బ్యాటరీస్ (6.73%) తదితర కంపెనీలుండగా, రాడికో ఖైతాన్ లిమిటెడ్ (-8.00%), భారతీ ఎయిర్ టెల్ (-6.51%), డెల్టా కార్ప్ లిమిటెడ్ (-6.24%), దేవాన్ హౌసింగ్ (-5.90%), క్రాంప్టన్ గ్రీవ్స్ (-5.75%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

జీఎస్‌టీ కోసం వివిధ సంస్థలతో బోధ్‌ట్రీ భాగస్వామ్యం

హైదరాబాద్: ఐటీ సేవల సంస్థ బోధ్ ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్, జీఎస్టీ సువిధ సేవలను దేవవ్యాప్తంగా అందించేలా క్లౌడ్ కంప్యూటింగ్ సేవలందించేందుకు పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. డేటా అనలిటిక్స్ సేవలను మరింత పారదర్శం చేసేలా హైటెక్ హెల్త్‌కేర్ అండ్ లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్ ప్లేయర్స్, మాన్యుఫాక్చరింగ్, ఎడ్యుకేషన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో సేవలందించేలా డీల్స్ కుదుర్చుకున్నట్టు తెలిపింది. శోభన్ డిజిటల్, శిరూప్ కన్సల్టెన్సీ, ఫైన్ డే ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, కాష్ ఐటీ, వీఆర్కే గ్లోబల బోధ్ ట్రీ తదితర కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సంస్థ ఎండీ ఎల్ఎన్ రామకృష్ణ తెలిపారు.

మార్కెట్లో కెనాన్ కొత్త ఉత్పత్తులు

న్యూఢిల్లీ: సినిమా, పీఆరో డీవీ సెగ్మెంట్‌లలో సరికొత్త ప్రొడక్టులను విడుదల చేసినట్టు కెనాన్ వెల్లడించింది. బ్రాడ్‌కాస్టింగ్ సెగ్మెంట్‌లో భవిష్యత్తును ప్రభావితం చేసేలా ఎవీటిని తయారు చేసినట్టు సంస్థ భారత సీఈఓ కజుతడా కొబయాషి వెల్లడించారు. డిజిటల్, సోషల్ మీడియా విస్తరిస్తున్న వేళ, సినిమా ఈఓఎస్ సీ 200, సినిమా ఈఓఎస్ సీ 300, మార్క్ 2, ఎక్స్‌ఏ 15, ఎక్స్ ఎఫ్ 405 తదితర ప్రొడక్టులను అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు.

2023 నాటికి తొలి బుల్లెట్ రైలు

- జపాన్ దేశ కాన్సుల్ జనరల్ నోడా ప్రకటన
- షింజో అబే భారత పర్యటనతో బలపడిన బంధం
- జపాన్ ను సందర్శించే భారతీయులు తక్కువే

న్యూఢిల్లీ: దేశంలో తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు మరో నాలుగేళ్లలో పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముంబై, అహ్మదాబాద్ నగరాల మధ్య చేపట్టిన ఈ రైలు ప్రాజెక్టు నిర్మాణం 2023 నాటికి పూర్తి కావాలని జపాన్ దేశ కాన్సుల్ జనరల్ ర్యోజినోడా అన్నారు. భారత్, జపాన్ రెండూ కూడా అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వాములు అని గుర్తు చేశారు. గతేడాది సెప్టెంబర్ లో జపాన్ ప్రధాని షింజో అబే గుజరాత్ లో పర్యటించిన తర్వాత ఈ బంధం మరింత బలపడిందన్నారు. గతేడాది సెప్టెంబర్ లో షింజో అబే, నరేంద్ర మోదీ హై స్పీడ్ రైలు ప్రాజెక్టును ప్రారంభించారు. అహ్మదాబాద్, ముంబై నగరాలను కేవలం రెండు గంటల వ్యవధిలో ఇది అనుసంధానించగలదు. ఈ ప్రాజెక్టును 2023 నాటికి పూర్తి చేయాలి అని నోడా పేర్కొన్నారు. జపాన్ ను పర్యాటక ప్రదేశంగా భారతీయుల్లో ప్రచారం చేస్తున్నామని, అయినా తమ దేశానికి వచ్చే భారతీయులు చైనీయుల కంటే తక్కువ అని తెలిపారు.

ఇండియాలో ప్రారంభమైన తొలి ఫిష్ ఫీడ్ ప్లాంట్

విజయవాడ: భారత దేశంలో తొలి ఫిష్ ఫీడ్ ప్లాంట్‌ను ప్రారంభించినట్టు కార్గిల్ ఆక్వా న్యూట్రిషన్ వెల్లడించింది. నూజివీడు ప్రాంతంలో ఈ ప్లాంట్ ఏర్పాటు కాగా, రైతులకు సురక్షితమైన, నాణ్యమైన ఆక్వాఫీడ్ పరిష్కారాలను అందించనున్నామని కంపెనీ ఎండీ చాడ్ గౌగెర్ వ్యాఖ్యానించారు. ఇండియాలో ఆక్వా పరిశ్రమ శరవేగంగా వృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించిన ఆయన, ఏపీ, బెంగాల్, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో రైతులకు దగ్గరవడమే తమ లక్ష్యమని తెలిపారు.

సైనికులకు వందనం: ఎల్‌జీ

హైదరాబాద్: కన్స్యూమర్ డ్యూరబుల్ ఉత్పత్తుల సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్, 69వ గణతంత్ర దినోత్సవాజీల సందర్భంగా 'కర్‌సలామ్' కార్యక్రమాన్ని ప్రకటించింది. భారతీయ సైనికులు అందిస్తున్న సేవలకు, వారిచ్చే స్ఫూర్తికి ఈ కార్యక్రమాన్ని అంకితం చేస్తున్నట్టు సంస్థ భారత హెడ్ కే శశికిరణ్ రావు తెలిపారు. సాయుధ దళాలకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిందిగా ఆయన ఆహ్వానించారు. గత సంవత్సరం కూడా తాము ఇదే ప్రచారాన్ని చేపట్టామని వెల్లడించిన ఆయన, ఈ సంవత్సరం సీఆర్‌పీఎఫ్ సంక్షేమ నిధికి రూ.కోటి విరాళంగా అందించనున్నట్టు తెలిపారు.

రోబోలు, ఏఐతో భయంలేదు: పెగా రీసెర్చ్

హైదరాబాద్: ఉద్యోగాల్లో రోబోలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెరగడంతో మరింత మెరుగైన ఉత్పత్తులు, సేవలు దగ్గరవుతాయే తప్ప, ఉద్యోగాలు పోతాయన్న భయం లేదని పెగా రీసెర్చ్ పర్కొంది. సంస్థ తయాజురు చేసిన ప్రపంచ అధ్యయనాన్ని పెగా సిస్టమ్స్ విడుదల చేయగా, మొత్త, 845 మంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ప్రశ్నించి ఈ స్టడీ చేసినట్టు సంస్థ తెలిపింది. తదుపరి తరం సాంకేతికతను త్వరగా అందిపుచ్చుకునేందుకు ఏఐ సాయపడుతుందని 77 శాతం మంది అభిప్రాయపడ్డారు. మెషీన్లు, రోబోలతో కలసి పనిచేయడం సులువుగా ఉందని 88 శాతం మంది పేర్కొనగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాస్ ఆదేశాలు పాటించలేకున్నామని 79 శాతం మంది పేర్కొనడం గమనార్హం.

స్మార్ట్‌ఫోన్లకు 'గుడ్ మార్నింగ్' బెడద

- ఇండియాలో మరింత ఘోరం
- ఫోటోలు, వీడియోలతో నిండిపోతున్న మెమొరీ
- ఖాళీ చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్న వినియోగదారులు
- అలాంటి మెసేజ్‌లను కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్న గూగుల్

న్యూఢిల్లీ: పొద్దున్న లేచి వాట్సాప్, ఫేస్బుక్ చూడగానే పదుల సంఖ్యలో గుడ్ మార్నింగ్ మెసేజ్లు ఉంటాయి. కొంచెం క్రియేటివ్గా గుడ్ మార్నింగ్ చెప్పడం కోసం ఫొటోలు, వీడియోలు జతచేసి మెసేజ్లు పెడుతుంటారు. ఇలాంటి మెసేజ్లు ఒకరోజులో మిలియన్ల కొద్దీ వెళుతున్నాయని, దీంతో ఫోన్ స్టోరేజీతో పాటు క్లౌడ్ స్టోరేజీలో కూడా మెమొరీ సరిపోవడం లేదని గూగుల్ ప్రొడక్ట్ మేనేజర్ జోష్ వుడ్వార్డ్ అంటున్నారు. భారతదేశంలోని ప్రతి మూడు స్మార్ట్ఫోన్లలో ఒక ఫోన్ ఈ గుడ్ మార్నింగ్ మెసేజ్ల కారణంగా స్టోరేజీ సమస్యలు ఎదుర్కుంటుందని, అమెరికాలో ప్రతి పది ఫోన్లలో ఒకటి ఈ సమస్య ఎదుర్కుంటోందని ఆయన తెలిపారు. మెమొరీ క్లియర్ చేసుకోవడానికి వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారని, వారి సౌకర్యార్థం ఫైల్స్ గో యాప్ను విడుదల చేసినప్పటికీ పెద్దగా ఉపయోగించడం లేదని వుడ్వార్డ్ అన్నారు. త్వరలోనే ఈ గుడ్ మార్నింగ్ మెసేజ్ల పేరుతో పంపే చిత్రాలు, వీడియోలను కట్టడి చేయడానికి, వీలైతే తొలగించడానికి ఓ అల్గారిథమ్ను కూడా తయారుచేయబోతున్నట్లు వుడ్వార్డ్ చెప్పారు. గుడ్ మార్నింగ్ ఫొటోలు, వీడియోల కోసం గూగుల్లో సెర్చ్ చేసే వారి సంఖ్య గత ఐదేళ్లలో పది రెట్లు పెరిగిందని, ఇక తక్కువ ధరకు 4జీ ఇంటర్నెట్ సదుపాయం ఉండటంతో అది మరింత పెరిగినట్లు తెలుస్తోంది.

గో ఎయిర్ రిపబ్లిక్ డే ఆఫర్

రూ.726కే విమానయానం

న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కంపెనీలు భారీ తగ్గింపు ధరలతో ఆఫర్లకు తెరదీస్తున్నాయి. గోఎయిర్ విమానయాన సంస్థ కేవలం రూ.726కే విమాన ప్రయాణ టికెట్ ను రిపబ్లిక్ డే ఆఫర్ కింద అందిస్తున్నట్టు ప్రకటించింది. ఈ రోజు నుంచి ఐదు రోజుల వరకు ఆఫర్ పీరియడ్ అమల్లో ఉంటుంది. మార్చి 1 నుంచి డిసెంబర్ 31 మధ్య ప్రయాణాలకు టికెట్లను బుక్ చేసుకోవచ్చు. అన్ని చార్జీలతో కలిపి వివిధ మార్గాల్లో రూ.726 నుంచి రూ.3,926 మధ్య ధరలపై టికెట్లను అందిస్తోంది. గో ఎయిర్ యాప్, గో ఎయిర్ డాట్ ఇన్ ద్వారా బుక్ చేసుకుంటే అదనపు ఆఫర్లు కూడా ఉన్నాయి. అన్ని మార్గాల్లో కాకుండా ఎంపిక చేసిన కొన్ని మార్గాల్లో పరిమిత సీట్లకే ఈ ధరలు వర్తిస్తాయి. ప్రయాణం రద్దయితే టికెట్లపై రూపాయి కూడా వాపసు రాదు. ఇప్పటికే స్పైస్ జెట్, ఇండిగో కూడా రిపబ్లిక్ డే ఆఫర్లను ప్రకటించాయి.

రెంటల్ సేవల కోసం రెన్టెజ్

హైదరాబాద్: పట్టణాలు, నగరాల్లో అద్దె ఇళ్ల సేవలందించేలా రెన్టెజ్ డాట్ కామ్ ను ప్రారంభించినట్టు నిర్మాణ రంగ నిపుణుడు సిద్ధార్థ ఉపాధ్యాయ్ వెల్లడించారు. అద్దె ఇళ్ల లభ్యత క్లిష్టతరమవుతున్న నేపథ్యంలో ఇతర యూజర్లు వెల్లడించే అభిప్రాయాల ఆధారంగా సరైన నిర్ణయం తీసుకునేందుకు ఈ పోర్టల్ సహకరిస్తుందని ఆయన తెలిపారు. అద్దె ఇంటి పరిసరాలు, అక్కడ లభించే వనరులు తదితరాలను కూడా తమ వెబ్ సైట్‌లో తెలుసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం దేశ రాజధాని ప్రాంతానికి పరిమితమైన సేవలను త్వరలోనే మిగతా అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తామని తెలిపారు.

పేలుతున్న ఐఫోన్ బ్యాటరీ

బీజింగ్: ఎట్టిపరిస్థితుల్లోనూ ఐఫోన్ బ్యాటరీని నోటితో కొరకకండి. ఎందుకంటే అది పేలుతుంది. కావాలంటే కింద ఉన్న వీడియో చూడండి. చైనాలోని ఓ ఎలక్ట్రానిక్ స్టోర్లో ఈ సంఘటన జరిగింది. తైవాన్ న్యూస్ పత్రిక పేర్కొన్న వివరాల ప్రకారం, వీడియోలో కనిపిస్తున్న యువకుడు ఐఫోన్ బ్యాటరీ కొనడానికి స్టోర్కి వచ్చాడు. అయితే చైనాలో నకిలీ ఐఫోన్ బ్యాటరీలు కూడా అమ్ముతుండటంతో వాటి విశ్వసనీయత పరీక్షించడానికి ఒక బ్యాటరీని నోటితో కొరికాడు. బ్యాటరీని నోటి నుంచి బయటికి తీసిన మరుక్షణంలో అది పేలిపోవడం స్టోర్ సీసీ కెమెరాలో రికార్డయింది.